ప్రజాశక్తి

శనివారం 29 జూన్ 2024 | 8 పేజీలు

ఎన్టీఆర్

కృష్ణా

అతిసార బాధ..అప్పుల వ్యధ !

- చికిత్సకు లక్షల్లో వ్యయం
- ఒకే కుటుంబంలో ఏడుగురికి వ్యాధి
- అప్పులపాలైన బాధిత కుటుంబాలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి: జగ్గయ్యపేట నియోజకవర్గంలో అతిసార బారినపడి ఆరుగురు ఇప్పటికే ప్రాణాలు కోల్పోయారు. వంద మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. వీరిలో కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది లక్షల్లో ఖర్చు చేసి అప్పులపాలయ్యారు. కుళాయి నీరు తాగి వ్యాధిబారిన పడి ఆసరా ఉండే కుటుంబ పెద్దను కోల్పోయి మరికొన్ని కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.

రంగయ్య చిత్రం పటం చూపుతూ కన్నీరుపెడుతున్న కుటుంబసభ్యులు

జగ్గయ్యపేటకు చెందిన చిమ్మనసత్తి నాగలక్ష్మి అతిసారతో బాధపడుతూ షేర్‌మహ్మద్‌పేట హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతోంది. ఇప్పటి వరకు ఈ కుటుంబంలో ఏడుగురు వ్యాధిబారిన పడ్డారు. గతంలో ఆమె తల్లి, సోదరి, ఆమె ఇద్దరు పిల్లలు, సోదరి ఇద్దరి పిల్లలు సైతం అతిసార బారిన పడ్డారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండటంతో సోదరిని విజయవాడలోని రెండు ప్రైవేటు ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స చేయించారు. రెక్కల కష్టం మీద బతికే ఈ కుటుంబం అప్పు చేసి ప్రయివేటు ఆసుపత్రులకు రూ.3 లక్షల వరకు బిల్లులు చెల్లించింది. అలాగే షేర్‌మహ్మద్‌పేటకు చెందిన షేక్ అల్లాఉద్దీన్, ఆయన కుమారుడుకీ అతిసార సోకింది. దీంతో తెలంగాణా రాష్ట్రం (మిగతా 2లో)

షేర్ మహమ్మద్‌పేటలో షేక్ అల్లావుద్దీన్‌ను పరామర్శిస్తున్న సిపిఎం నేతలు

అతిసార మృతులకు రూ.10 లక్షల చొప్పున చెల్లించాలి

- జగ్గయ్యపేట ప్రాంతంలో సిపిఎం బృందం పర్యటన
- ఆస్పత్రుల్లో బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, జగ్గయ్యపేట

అతిసార మృతులకు రూ.10 లక్షల చొప్పున చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, కె.సుబ్బరావమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతిసార ప్రబలిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో శుక్రవారం సిపిఎం బృందం పర్యటించింది. ఈ బృందంలో సిహెచ్.బాబూరావు, కె.సుబ్బరావమ్మతో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. వత్సవాయి పిహెచ్‌సి, జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట హెల్త్ సెంటర్, జగ్గయ్యపేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను పరిశీలించింది. (మిగతా 2లో)

బదిలీపై వెళ్లిన బందరు మున్సిపల్ కమిషనర్‌కు జైలు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం నుండి బదిలీపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్ చంద్రయ్యకు హైకోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. అకారణంగా విధుల నుండి సస్పెండ్ చేసిన ఆర్ఓ వెంకటేష్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్న హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆరు నెలల జైలు శిక్షతోపాటు రూ.2 వేల జరిమానా విధించింది.

మదర్సాలో విద్యార్థిని మృతి

కలుషిత ఆహారమే కారణం ?

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలోని అజిత్‌సింగ్‌నగర్ మదర్సాలో ద్వితీయ సంవత్సరం అరబిక్ చదువుతున్న సయ్యద్ కరిష్మా (17) కలుషిత ఆహారం తిని శుక్రవారం మృతి చెందింది. నార్త్ ఎసిపి దేవర కొండ ప్రసాద్ కథనం ప్రకారం... అజిత్‌సింగ్‌నగర్ మదర్సాలో 65 మంది విద్యార్థినులు అరబిక్ చదువుతున్నారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరుకు చెందిన సయ్యద్ మస్తాన్‌బి, మహబూబ్ సుబానీ కుమార్తె కరిష్మాకి గురువారం రాత్రి వాంతులయ్యాయి. దీంతో సంబంధిత ఉపాధ్యాయురాలు ఆ విద్యార్థినికి టాబ్లెట్ వేశారు. వాంతులు కొంత వరకు తగ్గాయి. నీరసంగా ఉండంతో పెరుగన్నం పెట్టారు. శుక్రవారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో విద్యార్థులు యథావిధిగా నమాజ్ చేశారు. అయితే ఉదయం 8.30 గంటల సమయంలో కరిష్మాకు వాంతులయ్యి కళ్లు తిరిగిపడిపోయింది. వెంటనే మదర్సా నిర్వాహకులు ఆమె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స అందేలోపే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కరిష్మా మాదిరిగానే వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న పలువురు విద్యార్థినులను పరీక్షించి, ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్య పరీక్షలు (మిగతా 2లో)

వైసిపి కృష్ణా జిల్లా కార్యాలయానికి నోటీసులు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : వైసిపి కష్ణాజిల్లా కార్యాలయానికి మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. వైసిపి కష్ణా జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అందుబాటులో లేకపోవటంతో కార్యాలయ సిబ్బందికి అధికారులు నోటీసులు అందించారు. అక్రమ కట్టడాన్ని ఎందుకు కూల్చకూడదో చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పార్టీ కార్యాలయ నిర్మాణం చేపట్టారు. అయితే దీని ముడా (మచిలీపట్నం అర్బన్ డెవల్మెంట్ అధారిటీ) అనుమతులు తీసుకోవాలని, కానీ అనుమతులు లేవంటూ నోటీసులు జారీ చేశారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీ పిట్టల కోటేశ్వరరావు, మంగమ్మ గార్లు

ది.29-6-2024 పదవీ విరమణ చేస్తున్న శ్రీ పిట్టల కోటేశ్వరరావు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు... వారి భావిజీవితం అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ...

కుమార్తెలు - అల్లుళ్లు

బిజిగ కోటేశ్వరి - సతీష్

వల్లబోయిన నాగలక్ష్మి - సర్వేశ్వరంవు

పిట్టల శైలజ

తమ్ముడు -మరదలు : పిట్టల శ్రీనివాసరావు - వెంకటరమణ

బావమరుదులు - చెల్లెళ్లు

తిక్కల సైదులు - సునీత తిక్కల వీరయ్య - సరిత

తిక్కల ఆంజనేయులు - పద్మ

మరియు మనుమలు, మనుమరాండ్రు, బంధుమిత్రులు

రియల్ రంగానికి రెక్కలు

వెంచర్లు, పొలాల రేట్లు పెరుగుదల

ప్రజాశక్తి - మైలవరం : నిన్న మొన్నటి వరకు స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా జోరందుకుంది. రాష్ట్రంలో టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాష్ట్ర రాజధాని అమరావతే అని ప్రకటించడంతో రియల్ ఎస్టేట్ రంగంలో కదలిక వచ్చింది. మైలవరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వెంచర్లు, పొలాల రేట్లు అమాంతంగా పెరిగాయి. జాతీయ రహదారి పక్కన ఉన్న పొలాలు ఎకరం ఇటీవల వరకు కోటి రూపాయల వరకు పలకగా, ఇప్పుడు రూ.1.50 కోట్లు పలుకుతోంది. మైలవరంలోని భవానీనగర్, న్యూ రామకష్ణ కాలనీలో ఉన్న వెంచర్లలో గతంలో గజం రూ.15 వేల నుండి రూ.17 వేల వరకు ఉండగా, ప్రస్తుతం రూ.20 వేలకు పైగానే పలుకుతోంది. పుల్లూరు, చంద్రగూడెం, తోలుకోడు, జి.కొండూరు మండలంలోని పలు ప్రాంతాల్లో ఉన్న మామిడి తోటలు, మెట్ట పొలాలు ఎకరానికి గతానికంటే రూ.10 లక్షలు అధికంగా ధరలు పెరిగాయి. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇదే విషయాన్ని ప్రచారం చేస్తున్నారు. విజయవాడ, గుంటూరు, హైదరాబాద్‌లలోని పలు ప్రాంతాల నుండి వ్యాపారులు గత పది రోజుల నుండి మైలవరం చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్లాట్లు, పొలాలు కొనేందుకు వస్తున్నారు. మరి కొంతమంది రైతులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు రాజధానిగా అమరావతిని ప్రకటించడంతో ఎకరం రెండు మూడు కోట్ల రూపాయల వరకు పలికిందని, మళ్లీ అలాంటి రేట్లు వస్తాయని అభిప్రాయపడుతున్నారు. మైలవరం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో సుమారు వందమందికి పైగానే ఉన్నారు. ప్రస్తుతం కొనేందుకు అనేక మంది వస్తున్నారు. పలువురు కమీషన్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ మారిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది.

మైలవరంలో ప్లాట్లు వేసిన వెంచర్

మైలవరంలో వెంచరును పరిశీలిస్తున్న విజయవాడకు చెందిన వ్యాపారులు

మొదటిపేజీ తరువాయి

అతిసార మృతులకు రూ.10 లక్షల చొప్పున లివ్వాలి

జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌లో బాధితురాలు సిమ్మసత్తి నాగలక్ష్మి మాట్లాడుతూ తమ కుటుంబంలో ఏడుగురు అతిసార బారిన పడ్డారని నేతల దృష్టికి తీసుకెళ్లింది. చికిత్సకు లక్షలాది రూపాయలు వ్యయం చేయాల్సి వచ్చినట్లు తెలిపింది. అనంతరం గ్రామంలో అతిసారకు గురై విజయవాడ, ఖమ్మం ఆస్పత్రుల్లో చికిత్స పొంది కోలుకుని ఇళ్లకు వచ్చిన మాకబోయిన శ్రీనివాసరావును, షేక్ అల్లావుద్దీన్‌లను పరామర్శించారు. గ్రామానికి మంచినీరు అందించే బావి, పైపులైన్‌లను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి సిహెచ్.నాగేశ్వరరావును అడిగి గ్రామంలో అతిసార, పారిశుధ్యం, మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ తమ గ్రామానికి సర్పంచ్ లేకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రాలేదన్నారు. గతంలో 8 మంది పారిశుధ్య కార్మికులు ఉండేవారని, వారికి సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో ఐదుగురు విధులకు రావడంలేదని తెలిపారు. ప్రస్తుతం ముగ్గురితో మాత్రమే పారిశుధ్య పనులు చేయిస్తున్నట్లు వివరించారు. అనంతరం జగ్గయ్యపేట గాంధీనగర్లో అతిసార మృతుడు ఉమ్మనేని రంగయ్య కుటుంబాన్ని నేతలు పరామర్శించారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత వత్సవాయి మండలంలో వ్యాధికి కారణాలను స్థానికులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సిపిఎం నేతలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా పాయింట్లు అపరిశుభ్రవాతావరణంలో ఉన్నాయని, తాగునీటి పైప్‌లైన్ లీకులు పూడ్చకపోవడంతో నీరు కలుషితమై ఈ మండలంలోని తొమ్మిది గ్రామాల్లో వ్యాధి వ్యాప్తి చెందిందని తెలిపారు. 30 మందికిపైగా వ్యాధి భారిన పడినట్లు పిహెచ్‌సి వైద్య అధికారులు చెప్పారు. షేర్‌మహ్మద్‌పేట గ్రామంలోనే 20 కేసులు వచ్చాయని వైద్య అధికారులు చెప్పారు.

బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

జగ్గయ్యపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాబూరావు, సుబ్బరావమ్మ మాట్లాడుతూ జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లోని సుమారు 300 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. వీరిలో 150 మంది వివిధ ఆస్పత్రుల్లో, మిగిలిన వారు ఇళ్ల వద్ద చికిత్స పొందారని తెలిపారు. ఆరుగురు మతి చెందారని తెలిపారు. అధికారులు మతుల సంఖ్యను తగ్గించేందుకు ప్రయత్నించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇటీవల విజయవాడలోనూ అతిసారతో 10 మంది మతి చెందారని, 200 మంది అస్వస్థతకు గురయ్యారని గుర్తుచేశారు. ఫిబ్రవరిలో గుంటూరులోనూ నలుగురు మరణించారన్నారు. గోదావరి జిల్లాల్లో సైతం బాధితులు పెరుగుతున్నారన్నారు. జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లోని 17 గ్రామాలు, జగ్గయ్యపేట పట్టణలోని 16 వార్డులలో వ్యాధి ప్రబలిందన్నారు. అన్నిచోట్లా పాత పైప్‌లైన్‌ను తొలగించి కొత్త పైపులైన్ ద్వారా మంచినీరు అందించాలన్నారు. పిహెచ్‌సిల్లో సౌకర్యాలు, సిబ్బంది అరకొరగా ఉన్నాయన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరతగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.సైదులు, సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, పట్టణ శాఖ కార్యదర్శి దాసరి నాగేశ్వరరావు, నాయకులు కోటా కష్ణ, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్ మియా, కోట రవికుమార్, రావెళ శేషు, ఎస్.రామనాథం, రామకష్ణ, టి.రమేష్, బి.రాము, ఎం.చంద్రశేఖర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నేతలు బాబూరావు, సుబ్బరావమ్మ, డి.వి.కృష్ణ, నాగమణి తదితరులు

అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలి

కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల్లో జవాబుదారీ తనంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. శుక్రవారం అవనిగడ్డలోని తహశీల్దారు సమావేశం మందిరంలో ఎంఎల్ఎ మండలి బుద్ధ ప్రసాద్‌తో కలిసి నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల జిల్లా అధికారులు తమ పరిధిలో పథకాలు అభివద్ధి కార్యక్రమాల అమలుకు జవాబుదారీతనంగా ఉండాలన్నారు. వివిధ శాఖల పురోగతిపై 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామన్నారు. ఇంజనీరింగ్ అధికారులు మంజూరైన పనులు టెండర్లు పిలవనివి చేపట్టినవి పూర్వ గతిలో ఉన్నవి పూర్తి చేసిన వాటి వివరాలతో చెల్లింపులు జరిగిన విషయాలపై దశలవారీ పురోగతి సమీక్షించుకోవాలన్నారు. ఎంఎల్ఎ బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కోడూరు నాగాయలంక మండలాల్లో చివరి

సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాలాజీ, చిత్రంలో ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

భూముల రైతులు డ్రైనేజీల సౌకర్యం, సాగునీటి సౌకర్యం సరిగా లేక పొలాలు ముంపు బారిన నడి నష్టపోతున్నారని అన్నారు. దివిసీమలో కాలువ శివారి భూములకు సాగునీరు ఇవ్వలేకపోతున్నామని, ఈ ఏడాది రైతులకు మేలు చేసే విధంగా తప్పకుండా సాగునీరు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. జులైలో వనమహోత్సవం నిర్వహించి కరకట్టల వెంబడి చెరువుగట్టుల పైన మొక్కలు నాటే ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, బందరు ఇన్చార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, జిల్లా ముఖ్య గణాంక అధికారి గణేష్, ప్రత్యేక అధికారి డీఈవో సహారా సుల్తానా పాల్గొన్నారు.

మదర్సాలో విద్యార్థిని మృతి

నిర్వహించి మందులు అందజేశారు. కరిష్మా ఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవపంచనామా, పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఎసిపి తెలిపారు. మదర్సా నిర్వహుకులు 10 మంది తమ అదుపులోనే ఉన్నారని, వారిని విచారిస్తున్నామని తెలిపారు.

కుళ్లిన మాంసం తినడమే కారణం ?

కరిష్మా మదర్సాలో కుళ్లిన మాంసం తిని మృతి చెంది ఉండవచ్చుననే అనుమానం వ్యక్తమవుతోంది. కుటుంబ సభ్యులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. మదర్సాలో 100 కిలోల కుళ్లిపోయిన మాంసాన్ని ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ గౌస్ గుర్తించారు. ఆ మాంసం శాంపిళ్లను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు.

మదర్సా ఎదుట కుటుంబ సభ్యులు నిరసన

మదర్సా ఘటన తెలియడంతో స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సుహాసిని, నార్త్ తహశీల్దార్, సింగ్‌నగర్ సిఐ గురుప్రకాష్, ఇతర అధికారులు మదర్సాకు వెళ్లారు. దాని నిర్వహణ, విద్యార్థినుల ఇబ్బందులు, కరిష్మా మృతికి దారితీసిన పరిస్థితులు, ట్రస్ట్ నిర్వహణ తీరును పరిశీలించారు.

ఏదో జరిగింది : కుటుంబ సభ్యులు

తమ కుమార్తె చాలా ఆరోగ్యంగా ఉండేదని, మదర్సాలో ఏదో జరిగి ఉంటుందని మృతురాలి తల్లి సయ్యద్ మస్తాన్‌బి కన్నీరు మున్నీరయ్యారు. కుళ్లిన మాంసం ద్వారా వండిన పదార్థాలు తినడం వల్ల తమ కుమార్తె చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ మదర్సా ఎదుట నిరసనకు దిగారు. ఏడాదిన్నర నుంచి తమ కుమార్తె ఇక్కడే ఉంటోందని చెప్పారు. మృతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

అతిసార బాధ... అప్పుల వ్యధ

ఖమ్మంలోని ప్రయివేటు ఆస్పత్రిలో చేరారు. చికిత్సకు రూ.1.50 లక్షలు ఖర్చు చేయాల్సి వచ్చింది. ఈ ఇద్దరే కాదు...జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలు, జగ్గయ్యపేట పట్టణంలో ఇప్పటి వరకు మొత్తం 120 మంది వ్యాధి బారిన పడినట్లు అధికారులు చెబుతున్నారు. వీరిలో పరిస్థితి విషమించిన 18 మందిని మెరుగైన ఆస్పత్రికి అధికారులు సిఫార్సు చేశారు. వీరిలో అత్యధికులు చికిత్సకు లక్షలు వ్యయం చేసి అప్పుల పాలయ్యామని వాపోతున్నారు.

కుళాయి నీరు తాగి

జగ్గయ్యపేటకు చెందిన రంగయ్య గరుగులు అమ్మి (డబ్బు దాచుకునేందుకు వాడే రంగు వేసిన మట్టి కుండలు) కుటుంబాన్ని పోషిస్తాడు. గత గురువారం వారు నివసించే ప్రాంతంలోని కుళాయి నీటిని తాగాడు. వెంటనే వాంతులు, విరేచనాలతో మంచాన పడ్డాడు. మరుసటి రోజునే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. రంగయ్య మృతితో ఆయనపై ఆధారపడిన ఆరుగురు కుటుంబ సభ్యులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

దస్తావేజు పోయినది

నేను ది.**18-06-2024**వ తేదిన నాకు హక్కు గా గల విజయవాడ, గుణదల స్థలము నకు గల దస్తావేజులు రీసర్వే నెం:**37/3** లోని చ.గ **871-2** లు నివేశన స్థలం విజయవాడ ఎన్టీఆర్ జిల్లాలోగల స్థిరాస్తికి సంబందించిన విజయవాడ గుణదల సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం: **2686/2012**, మాచవరం లో జిరాక్సు తీసుకొను క్రమములో నా వద్ద నుండి 3వ పేజి జారిపడి పోయినది. ఎంత వెదకిన దొరకలేదు. కావున దొరికిన వారు తెలియజేయగలరు.

ఇట్లు:- ఆసద్ జకీర్ హుసేన్, భర్త జకీర్ హుసేన్, , డోర్ నెం:**52-5/1-6/1**,యూత్ వెల్‌పెర్ హస్టల్‌ఎదుట, వెట్నరీ కాలనీ, విజయవాడ-8, ఫోన్: **9966138114**

Before The Honourable Deputy Registrar of Chits at Ongole
(Application for reference of a Dispute)
Dispute No. 22 of 2022
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Rep.by its Foreman / Branch Manager, Ongole ... Disputant.
Versus
1. **Nagoti Kumar** and 5 others ... Opponents.

Notice

To,
Opp-2. **Iddipilli Pavan Kumar,**
S/o **Kumar Guru Prasad,**
Occ: Business and residing at D.No.9-12-27, Pulavari Street, Kothapet, Vijayawada.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే19-07-2024**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

ANDHRA PRADESH TOURISM DEVLOPMENT CORPORATION LIMITED
opp. NTR Collector Office, M.G. Road, Vijayawada-520 002.
Cell : 97053 89700, 88977 02929.

Tender Notification

Sealed Tenders are invited from registered Security Services/Agencies who are having minimum of 5 year's experience in the same field for providing Security Services to the properties APTDC, Vijayawada Division.

Interested Agencies can purchase Tender Schedules from our office of Divisional Manager, APTDC, Lemon tree premier 5th Gate, Opp. NTR District Collector Office, M.G. Road, Vijayawada from **29-06-2024 to 02-07-2024 at 03.00 PM** on all working days in office hours by paying cash or DD drawn in favor of **"APTDC LIMITED, VIJAYAWADA".** The Tender Schedule cost is **Rs. 3,540/-** Last day of receipt sealed tender on date **02-07-2024 at 04.00 PM** in the above address. Management of APTDC reserve right to reject any tender or all tenders without assailing any reason whatever.

Sd/- **Division Manager, APTDC, Vijayawada.**

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 8/2024 ఇన్
ఓ.యస్. నెం. 427/2022

బిట్వీన్ :
గరికిపాటి హనుమంతరావు ... పిటీషనర్/డిహెచ్‌ఆర్
మరియు
ఖమురున్నీసా .... రెస్పాండెంట్/ జెడిఆర్
భర్త : అబ్దుల్ అజీజ్, హైదరి మస్జిద్ ఎదురుగా, ఎడమవైపు 2వ ఇల్లు (పెదన ముస్లిమ్స్), యనమలకుదురు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు ఇ.పి. 8/2024 ఇన్ ఓ.యస్. 427/2022లో రెస్పాండెంట్/ జెడిఆర్ అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 25-7-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షములో పై కేసు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 25-7-2024
మచిలీపట్నం
తేది : 27-6-2024

పోతుల మురలీకృష్ణ,
పిటీషనర్/ డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది,
మచిలీపట్నం.

IN THE COURT OF THE 1ST ADDL. DISTRICT JUDGE : KRISHNA, MACHILIPATNAM
G.W.O.P. NO. 30/2024
(In the Matter of the minor Mahankali Rama Sathya Karthikeya Sharma,m a/a 3 years)

Between :
Mahankali Leela Venkata Guru Teja ..... Petitioner
And
Mahankali Mounika @ Vedula Mounika, W/o Leela Venkata Guru Teja, D/o Vedula Srinivasa Murthy, 2nd Floor, Balaji school Compound,Revathi Center, Machilipatnam. .... Respondent

పై నెంబరు ఓ.పి.లో మైనరు అయిన మహంకాళి రామ సత్య కార్తికేయ శర్మను రెస్పాండెంటు నుండి తన కస్టడీకి ఇప్పించి గార్డియన్‌గా ధృవీకరణ కొరకు పై పిటిషన్‌ను పిటీషనర్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ది. 19-7-2024న పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరై తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 19-7-2024
మచిలీపట్నం. **నున్నా అరవింద్**
ది.28-6-2024 **పిటీషనర్ తరపున అడ్వకేటు**

ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. No. 29/2022

బిట్వీన్:
వాది: Kopparthi Krishna Srinivas
Vs
ప్రతివాదులు:
1. M/s. Harsha Surgicals, Gudlavalleru, Rep. by its Prop: Ballem Ananda Babu.
2. Ballem Ananda Babu, S/o. Siva Narayana, Harsha Surgical Business, R/o. Inner Ringroad, Bypass Teja Enclave, Flat No. 162, Guntur, Guntur Dist.,

ఈ నెంబరు దావాలో ప్రతివాదులుకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపించినను వాళ్ళు తీసుకొనక వాదిని చిక్కులు పెట్టవలెననే దురుద్దేశ్యముతో కాలయాపన చేయుచున్నందున వారికి దావా సమన్లు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేసి పై ప్రతివాదులు హాజరు నిమిత్తము **ది. 08-7-2024 సం॥తేదీకి వాయిదా వేసినారు.** కావున సదరు వాయిదాకు ప్రతివాదులు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10 గంటలకు** శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఎన్.ఆనంద చక్రవర్తి
నరసాపురం అడ్వకేట్, నరసాపురం
ది.26-6-2024 సెల్: 98491 45267

రోడ్డు ఆక్రమణలతో ఇబ్బందులు

- తొలగించాలని కాలనీవాసుల వినతి

రోడ్డును ఆక్రమించిన దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి పంచాయతీ పరిధిలోని నారాయణరావునగర్ రోడ్డు ఆక్రమణ గురికావడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్లనే నారాయణ రావు నగర్ రహదారి ఆక్రమణ గురైందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రహదారి ఆక్రమణలను వెంటనే తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. నలభై అడుగుల ఉండవలసిన రోడ్డు పది అడుగులు వరకు కుంచించి పోవడంతో కాలనీ వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ ప్రధాన రహదారి నుండి గురుకుల పాఠశాలకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణలకు గురి కావటంతో రోడ్డు కుంచించుకు పోయింది. ఆక్రమణదారులు డ్రైనేజీ దాటి రోడ్డుమీదికి రావటం, ఆక్రమణలలో దుకాణాలు, కార్లు షెడ్లు వెలవటంతో ఆ రహదారి ప్రయాణం నరకంగా మారిందని కాలనీవాసుల గగ్గోలు పెడుతున్నారు. ఈ రహదారిలో గురుకుల పాఠశాల, మండల పరిషత్ పాఠశాల, మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఉండటంతో విద్యార్థి విద్యార్థులు సిబ్బంది ఈ రహదారి లో రాకపోకలు సాగించాలంటే భయభ్రాంతువుతున్నారు. అసలే గుంతల మయం, వర్షాకాలంలో ఆ గుంతలలో నీరు నిలవడంతో వాహన చోదకులు ప్రమాదాల గురవుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి కుంగిపోయి ఎత్తు పల్లాలతో గోతులమయంగా మారింది. పాఠశాలకు సైకిళ్ల మీద వెళ్లి విద్యార్థిని విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, ఆటో కార్మికులు రాకపోకలు సాగించే వారు తరచుగా ప్రమాదాల గురవుతూ ఆసుపత్రుల పాలవుతున్న పట్టించుకునే నాథుడు లేడని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణదారులు రహదారికి ఇరువైపులా ఉండవలసిన డ్రైనేజీని ఆక్రమించి తమ వాహనాల పార్కింగ్ కి పక్కా కట్టడాలు నిర్మించుకోవడం, మరి కొంతమంది రోడ్డు మార్జిన్ లోనే పక్కా కట్టడాలతో బడ్డీ కొట్లు ఏర్పాటు చేయటం, కొంతమంది రోడ్డు మధ్యలోకి ఫెన్సింగ్లు వేసి గార్డెన్ ఏర్పాటు చేయటం లాంటి చర్యల వల్ల రోడ్డు కుషించుకుపోయింది. ఉన్న కొంచెం రహదారి పెద్ద పెద్ద గుంతలు పడి ఉండడంతో ఈ రహదారి వెంట వాహనాలు వెళ్లాలన్నా , పాదాచార్లు నడిచి వెళ్లాలి అన్న చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇలా ఒకళ్ళను చూసి ఒకళ్ళు రోడ్డు మొత్తాన్ని ఆక్రమిస్తూ పోతూ ఉన్న పంచాయతీ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు అధికారుల పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి పై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి, అస్తవ్యస్తంగా మారిన రహదారికి మరమ్మతులు చేయించాలని పాలకులను ,అధికారులను కోరుతున్నారు.

చిత్తడిగా మారిన బండారుగూడెం రోడ్డు

రోడ్డు బాగుచేయాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : బండారుగూడెం ప్రధాన రహదారి బురదమయంగా మారిందని, దానిని బాగు చేయించాలని పంచాయితీ కార్యదర్శి కి శుక్రవారం సిపిఎం నాయకులు లెనిన్ , డివైఎఫ్ఐ యువకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ బండారు గూడెం గ్రామంలో రోడ్ల మీదకి కట్టడాలు కట్టుకు రావటంతో ప్రజల రాకపోకలకు, వాహనాలకు చాలా ఇబ్బందిగా మారిందని చెప్పారు. దీని వలన డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల నీరు రోడ్డు మీద నిలిచిపోతుందని తెలిపారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు మొత్తం బురద మయంగా మారిందని జనం నడవడానికి వీలు లేని పరిస్థితి ఉందని చెప్పారు. అక్రమ కట్టడాలను తొలగించి, రోడ్డు బాగు చేయించి ఈ సమస్యలు త్వరగా పరిష్కారించాలని బర్రె లెనిన్, డివైఎఫ్ఐ నాయకులు కొల్లాబత్తిన నాగేంద్ర, మరి గ్రామ ప్రజలు పంచాయతీ సెక్రటరి కసుకుర్తి శ్రీనివాసరావుకి వివరించారు.

అగ్నిప్రమాద బాధితురాలికి సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన నిరుపేద ఎస్టీ మహిళ కుటుంబానికి అండగా ఉంటామని అవనిగడ్డ శాసనమండలి సభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ తెలిపారు. స్థానిక నారాయణరావు నగర్ ఎస్టీ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితురాలు గరికపాటి యశోదను శుక్రవారం సాయంత్రం వెంకట్రామ్ పరామర్శించారు. వెంకట్రామ్ పరామర్శతో అగ్ని ప్రమాద బాధితురాలు యశోద కన్నీరు మున్నీరుగా విలపించింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో అడపా రాంబాబు, జనసైనికులు కలిసి అందించిన రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని వెంకట్రామ్ బాధితురాలకు అందచేశారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ బాధిత కుటుంబం త్వరగా కోలుకుని ఇల్లు నిర్మించుకునేలా దాతలు, జనసైనికులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, బీజేపీ మండల అధ్యక్షులు పిండి రేవతి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో ఐఎఎస్ అధికారి నివాస్

ప్రజాశక్తి-మోపిదేవి : శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామివారిని ఐఎఎస్ అధికారి జే నివాస్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించు కున్నారు. అనంతరం శ్రీ స్వామివారిని నివాస్ దంపతులు దర్శించుకొనగా, ఆలయ పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నివాస్ దంపతులను ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్ర పటాన్ని జ్ఞాపికగా అందించారు.

పీవీ నరసింహారావుకు నివాళి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : స్థితప్రజ్ఞుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని, స్ఫూర్తిని నేటి రాజకీయ నాయకులు, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, కూటమి,మరియు వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా, విగ్రహ కమిటీ కార్యదర్శి, టిడిపి కష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రధాన పార్క్ వద్ద నున్న పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు మాట్లాడుతూ నరసింహారావు దేశానికి, మన రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మచిలీపట్నం తో స్వర్గీయ పీవీ నరసింహారావుకు ఎంతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. జనసేన నియోజక వర్గ ఇన్చార్జి బండి రామకష్ణ మాట్లాడుతూ సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా భూసంస్కరణలను అమలు చేసిన స్వర్గీయ పీవీ నరసింహారావుకు కూడా మన వ్యవసాయక సమాజం ఖచ్చితంగా రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది , మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు లంకి శెట్టి బాలాజీ, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, గొర్రెపాటి గోపీచంద్ తెలుగు రైతు కష్ణా జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, టిడిపి నాయకులు, ఎండి ఇలియాస్ పాషా, పల్లపాటి సుబ్రహ్మణ్యం, ఆళ్ల మాధవ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మృతుడు ఇలాంగేశ్వరన్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని వరం పివిఆర్ మాల్‌లో ఓ వ్యక్తి పివిఆర్ క్యాంటీన్‌లో విద్యుత్ ఘాతుకానికి గురికావడంతో మృతి చెందాడు. మృతుడు పొట్ట కూటి కోసం తమిళనాడు నుండి కూలి పనులకు వచ్చిన ధన రాజ్ ఇలాంగేశ్వరన్ (35)గా పోలీసులు గుర్తిం చారు. అసం పూర్తి నిర్మాణంలో ఉన్న మాల్‌ను హడావుడిగా ప్రారంభించిన యాజమాన్యం గతంలో నిర్మాణం పూర్తి కాలేదని మచిలీపట్నం నగరపాలక సంస్థ పర్మిషన్లకు బ్రేక్ వేశారు. అవేమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా మాల్ ప్రారంభించిన యాజమాన్యం వర్కర్లు, సిబ్బంది భద్రత గాలికి వదిలేసింది. చిలకలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో షార్ట్ సర్క్యూట్తో ఓ పురిల్లు దగ్ధమైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఆ గ్రామంలోని చేబ్రోలు వినయ్ కి చెందిన పూరిళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు దగ్ధం కాగా కుటుంబ సభ్యులు ఇంటి వద్ద లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. సంఘటన తెలియగానే అవనిగడ్డకు చెందిన అగ్నిమాపక సిబ్బంది పుట్టగొట్టిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో బాధితులు కట్టుబట్టలతో నసహాయులుగా నిలిచారు. వీరికి మాల మహానాడు జిల్లా కన్వీనర్ దోవ గోవర్ధన్ బియ్యం నిత్యవసర సరుకులు సమకూర్చారు.

1న పింఛన్ల పంపిణీ : ఎంపిడిఒ

పజాశక్తి-పెదపారుపూడి : జూలై 1వ తేదీన మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం ఇచ్చే పింఛన్లను లబ్ధిదారుల ఇంటివద్దే సచివాలయ సిబ్బందితో పంపిణీ చేస్తామని ఎంపిడిఒ టి. సీతా మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ ఫేర్ సహాయకులతో ఆమె సమావేశం నిర్వహించి మాట్లాడారు ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణి ప్రారంభించి అదే రోజు పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** జులై ఒకటవ తేదీన సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేయాలని ఎండిఒ షేక్ మోహిత సుభాని అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయం 6 గంటల నుండి ఒక్కొక్కరు విడిగా 50కి పైగా పంపిణీ చేయవలసి ఉంటుందని, సిబ్బందికి ఒక ఏరియా కేటాయించడం జరిగిందన్నారు. వద్ధులకు, వితంతువులకు పెరిగిన రూ.4000 ఏరియల్ కలిపి మొత్తంగా 7000 రూపాయలు, వికలాంగులకు ఈ నెల నుండి 6000 రూపాయలు పంపిణీ చేయాలన్నారు.

అండగా ఉంటా.. అందుబాటులో ఉంటా : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలం గోపువాణిపాలెం, మద్రివాడ,యలమర్రు,చిన్నపారుపూడి విజయోత్సవ ర్యాలీ లో వర్ల కుమార్ రాజా తనను గెలిపించి చట్టసభకు పంపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం పెదపారుపూడి మండలం గోపువాణిపాలెం, మద్రివాడ, యలమర్రు, చిన్నపారుపూడి గ్రామలలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో నియోజకవర్గంలోని సమస్యలన్నీ చూశానని, ఆ సమస్యలన్నీ పరిష్కరించి.. నియోజక వర్గాన్ని అభివద్ధిబాటలో పయనింపచేస్తానన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్, మండల కార్యదర్శి మసిముకు రాంబాబు, కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు సూరపనేని సత్యనారాయణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఎంఎల్ఎ సుజనాను కలిసిన శేషగిరిరావు

సుజనాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ శేషగిరిరావు తదితరులు

ప్రజాశక్తి - భవానీపురం : ఎపి పి.టి.డి (ఆర్టీసీ) బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్పీ శేషగిరి రావు ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వై.సుజనా చౌదరిని శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సాగర్, వి. జానకిరామ్, ఎం.మోజెష్, పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బలివాడ రామారావు పట్నాయక్ జ్ఞాపకార్థం పుచ్చపల్లి లీల ఎలిమెంటరీ స్కూల్లో అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలివాడ శివకుమార్ పట్నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నోట్‌బుక్స్. బిస్కెట్లు. చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు నాగోతి రామారావు చేతుల మీదుగా పంపిణీ చేసి మాట్లాడుతూ బలివాడ రామారావు పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారి కుమారుడు శివకుమార్ పట్నాయక్ చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా గొప్పవన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ భావన పల్లవి మాట్లాడుతూ ఈరోజు తండ్రి పేరు మీద శివకుమార్ పట్నాయక్ పుస్తకాలు పంపిణీ చేయటం చాలా ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. కోటేశ్వరరావు, బంగారు రాజు, డి. శ్రీనివాసరావు అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

రాధాకృష్ణకు చిత్రపటం అందజేస్తున్న ఇఓ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం తెలంగాణా, ఝార్ఖండ్ రాష్ట్రాల గవర్నర్, లెఫ్ట్‌నెంట్ రాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం వీరు శ్రీ మల్లేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయుష్ కుమార్ శుక్రవారం విచ్చేశారు. వీరికి ఆలయ ఈవో కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం,, చిత్రపటం అందజేశారు.

పురాణపండ శ్రీనివాస్ రచించిన పుస్తకాలను ఆవిష్కరించిన వాణీమోహన్

దుర్గమ్మ దేవస్థాయంలో జరిగే ఖడ్గమాలార్చన పూజా కార్యక్రమంలో రాష్ట్ర ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ కమిషనర్ వాణీమోహన్ కుటుంబ, కిమ్స్ హాస్పిటల్స్ చైర్మన్, మాజీ మంత్రి బొల్లినేని కృష్ణయ్య శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్ అత్యద్భుతంగా రచించి సంకలనం చేసిన 'శ్రీమాలిక' 25వ ప్రచురణను సీనియర్ ఆఫీసర్ డాక్టర్ జి.వాణీ మోహన్ ఆవిష్కరిచారు. మంగళగిరి నృసింహ భగవానుని ప్రత్యేక గ్రంథం 'నారసింహ ... ఉగ్రసింహ' తృతీయ ప్రచురణను బొల్లినేని కృష్ణయ్య ఆవిష్కరించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు మాట్లాడుతూ అనన్య దుర్గమ్మను కొలిస్తే జీవితంలో జయాలే కానీ భయాలుండవని పేర్కొంటూ దేవస్థానానికి పరమాద్భుతమైన 'సౌభాగ్య' లక్ష గ్రంథాలను యాత్రికుల సౌకర్యార్థం బహూకరించిన బొల్లినేని కృష్ణయ్యకు, పరమ శోభాయమానంగా రూపొందించిన ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ మర్యాదల మధ్య వేదపండితులచే ఆశీర్వచనం, దుర్గమ్మ చిత్రపటాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ కమిషనర్ వాణీమోహన్, మాజీ మంత్రి బొల్లినేని కష్ణయ్యలకు ఇ.ఓ రామారావు అందజేశారు.

వ్యాపార విశ్లేషణతో విస్తృత అవకాశాలు

ప్రజాశక్తి- వన్‌టౌన్ : విద్యార్థులు వ్యాపార విశ్లేషణా రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజమెంట్ స్టడీస్ ఆచార్యులు డాక్టర్ తురగా నాగేంద్రకుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ది ఫ్యూచర్ ఆఫ్ బిజినెస్ అనలిటిక్స్ - ట్రెండ్స్ అండ్ ఎమెర్జింగ్ టెక్నాలజీస్' అంశంపై శుక్రవారం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన తురగా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ వ్యాపార విశ్లేషణ అనేది నేడు విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న రంగమన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాల్లో నూతనంగా వస్తున్న ఆవిష్కరణలను తెలుసుకోవాలన్నారు. తద్వారా విద్యార్థులు తమ అభివద్ధికి అవసరమైన ఆలోచనలు చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విభాగాధిపతి హేమంత్‌కుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

డ్రైయిన్లలో పూడికతీయండి

సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి

డ్రైనేజీలో చెత్తను చూస్తున్న సత్యబాబు, స్థానికులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ అప్పలస్వామి వీధిలో అవుట్ పాల్ డ్రైనేజీ కాలవలు చెత్తాచెదారంతో పురుగులు పట్టి ప్రమాదకరంగా మారాయని వెంటనే తగు చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాలని కాపాడాలని మున్సిపల్ అధికారులకు సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో సిబ్బంది సంఖ్య కొరత వలన పారిశుధ్య పనులు సక్రమంగా జరగడంలేదని గత మూడేళ్ళ ..గా సిబ్బందిని సంఖ్యను పెంచమని ప్రభుత్వాలను కోరిన పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికే నగరంలో మంచినీటి కాలుష్యంతో డయారియా కేసులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పారిశుధ్యం అధ్వానంగా తయారవడం వల్ల దోమల ఉధృతి పెరిగి విష జ్వరాలు ప్రమాదం ఉందని మున్సిపల్ కమిషనర్ పుండ్కర్‌కు సిబ్బంది సంఖ్యను పెంచే విధంగా ఉన్న సిబ్బందిని నగరంలో విధులు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకొని నగర ప్రజల ఆరోగ్యాలని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

కృషి విజ్ఞాన కేంద్రానికి ప్రశంసా పత్రాలు

కార్యక్రమానికి హాజరైన ముఖ్యులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 25 నుండి 27 వరకు రాజమండ్రిలోని కేంద్రీయ పొగాకు పరిశోధనా స్థానంలో కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక జోనల్ సదస్సు నిర్వహణ అగ్రికల్చరల్ టెక్నాలజీ అప్లికేషన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (అటారి) జోన్ - 10 ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ఉన్న 72 కృషి విజ్ఞాన కేంద్రాలు పాల్గొన్నాయి. గత 2023-2024 సంవత్సరంలో నిర్వహించిన క్షేత్ర పరిశీలన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలను ఆధారంగా చేసుకుని బహుమతులు, ప్రశంసా పత్రాలు జారీ చేశారు. ఇందులో డాక్టర్ కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడుకు మూడు అంశాలలో తృతీయ స్థానం సాధించింది. అధిక సంఖ్యలో పశు సంపద, ఎక్కువ సంఖ్యలో వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలకు, హరిజన ఉపప్రణాళిక అమలు చేసినందుకు గానూ ఈ బహుమతులు అందజేశారు. సంస్థలో పనిచేస్తున్న వివిధ శాస్త్రవేత్తలకు, ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్. ఎస్.కృష్ణంరాజు సిబ్బందికి అభినందనలు తెలిపారు. రాబోయే కాలంలో మరింత బాధ్యతగా రైతులకు వివిధ వివిధ రకాల వ్యవసాయ సేవలను, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

దయానంద్ సాగర్ వర్శిటీకి నాక్ ఎ ప్లస్ గుర్తింపు

సమావేశంలో పాల్గొన్న దీపక్ తదితరులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : దయానంద్ సాగర్ విశ్వవిద్యాలయానికి నాక్ ఎ ప్లస్ గుర్తింపు లభించిందని యూనివర్శిటీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దీపక్ కలోఖే తెలిపారు. నగరంలోని ఓహోటల్‌లో యూనివర్శిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగుళూరు కేంద్రంగా నడుస్తున్న తమ వర్శిటీకి దక్షిణ భారత దేశంలోని వివిధ ప్రాంతాలలో యూనివర్శిటీ శాఖలు ఉన్నాయని తెలిపారు. తమ విశ్వవిద్యాలయం బిటెక్ కోర్సులతో పాటు మేనేజ్‌మెంట్, ఆర్ట్స్‌లో పలు కోర్సులను అందిస్తుందని తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. తమ వర్శిటీలో పూర్తి స్థాయి మౌళిక సదుపాయాలు, హైటెక్ ల్యాబ్, ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కూడా ఉందని తెలిపారు. వీటితో పాటు ప్రతి విద్యార్థికి స్కాలర్‌షిప్ పొందే విధంగా వివిధ కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు. బిటెక్ కోర్సులతో పాటు మేనేజ్‌మెంట్ కోర్సులకు ప్రతి ఏటా మన రాష్ట్రం నుండి సుమారు 700 మంది విద్యార్థులు వివిధ కోర్సులలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఇంజనీరింగ్, స్కూల్ ఆఫ్ లా, స్కూల్ ఆఫ్ కామర్స్, స్కూల్ ఆఫ్ డిజైన్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, స్కూల్ ఆఫ్ అ ప్లయిడ్ సైన్స్ అండ్ హెల్త్ సైన్స్ వంటి కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో క్లస్టర్ హెడ్ సాయి ప్రసాద్, క్లస్టర్ మేనేజర్ నిర్మల్, అడ్మిషన్స్ అండ్ కౌన్సిలింగ్ మేనేజర్ కిరణ్మయి పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం పశు వైద్యశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉపసంచాలకులు కాటూరి వెంకటేశ్వరరావు ఈ నెల 30 నాడు ఉద్యోగ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా శుక్రవారం నాడు సన్మాన కార్యక్రమం నందిగామ పశు వైద్య శాఖ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథులుగా జిల్లా జాయింట్ డైరెక్టర్ విద్యాసాగర్, జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడుతూ ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న కాటూరి వెంకటేశ్వరరావు చాలా కాలం పాటు పశు వైద్య శాఖలోనే పని చేసిన సేవల గురించి కొనియాడారు. జాయింట్ డైరెక్టర్ విద్యాసాగర్, మండల అధికారులు, పశు వైద్య శాఖ సిబ్బంది, పాల్గొని ఉద్యోగ విరమణకు వచ్చిన అతిథులుశాలువ పులమాలతో సన్మానించారు. నందిగామ వైద్యశాఖ సిబ్బంది సన్మానించారు.నందిగామ వైద్యశాఖ వైద్యులు బత్తిన వెంకట్రావు, డాక్టర్ ప్రదీప్ చంద్ర, డా. బి. నీరజ, పలువురు వైద్యులు, సిబ్బంది రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

శాంసంగ్ గెలాక్సీ పరికరాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శాంసంగ్ సంస్థ ఆధ్వర్యంలో గెలాక్సీ జెడ్ స్మార్ట్‌ఫోన్‌లు, ఎకోసిస్టమ్ పరికరాలను వచ్చే నెల 10వ తేదీన గ్లోబల్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శాంసంగ్ షోరూమ్ ప్రతినిధి కె. ప్రసాద్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్ ఫోన్లకు అద్భుతమైన డిమాండ్ ఉందని దానికి అనుగుణంగా ఎప్పటికపుడు నూతన పరికరాలనుఅ ందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నూతన ఉత్పత్తులను శాంసంగ్ దేశ వ్యాప్తంగా ఆవిష్కరిస్తుందని ఇందులో భాగంగా నగర మార్కెట్లోకి కూడా రానున్నాయని తెలిపారు.

30న జీ తెలుగు ప్రత్యేక కార్యక్రమాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : తెలుగు ప్రజలకు విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించే జీ తెలుగు ఈ నెల 30వ తేదీన ప్రత్యేక కార్యక్రమాలను అందిస్తున్నట్లు ఛానల్ ప్రతినిధి కె.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ ఆదివారం బైరవకోన పేరుతో హారర్ థ్రిల్లర్ కార్యక్రమాన్ని అందిస్తున్నామని తెలిపారు. సాయంత్రం నుండి నాన్‌స్టాప్‌గా ప్రత్యేక కార్యక్రమాలను అందిస్తున్నామని రానున్న కాలంలో ప్రేక్షకులకు విజ్ఞానం, వినోద కార్యక్రమానలు పెద్ద ఎత్తున అందించనున్నట్లు తెలిపారు.

డ్రగ్స్ వాడకం పెను ప్రమాదం

ప్రజాశక్తి - కంచికచర్ల : విద్యార్థులు, యువత డ్రగ్స్ బారినపడితే అది వారి భవిష్యత్తుపై పెను ప్రభావం చూపుతుందని, వారిలో నేర ప్రవృత్తి పెరగడమే కాకుండా క్రైమ్ రేట్ కూడా పెరుగుతుందని నందిగామ ఏసిపి డాక్టర్ బి.రవికిరణ్ విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం మిక్ కాలేజీలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కొందరి యువశక్తి నిర్వీర్యం కావడం బాధాకరమన్నారు. డ్రగ్స్ అమ్మిన, విని యోగించిన వారిపై ఎన్డిపిఎస్ యాక్ట్ పెడతామని తెలిపారు. నందిగామ రూరల్ సిఐ పి.చంద్రశేఖర రావు, మిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజేష్, కంచికచర్ల ఎస్సై 2 హైమావతి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు వినియోగిస్తే చర్యలు

ప్రజాశక్తి - తిరువూరు : లీగల్ సర్వీస్ అథారిటీ తిరువూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు అమ్మినా, వినియోగించినా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కె.మోతిలాల్ తెలిపారు. విద్యార్థులు అటువంటి వాటికి దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాక దాని లక్ష్మినారాయణ, సీనియర్ న్యాయవాదులు ఎస్.జనార్ధన్‌రావు, ఎం.నాగేంద్ర ప్రసాద్, చింతల వెంక టరెడ్డి, రాజవరపు శ్రీనివాసరావు, అధ్యాపకులు, యాజమాన్యం పాల్గొన్నారు.

బుద్ధ విహార్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి : కలెక్టర్

నిర్మాణంలో నిలిచిన శయన బుద్ధవిహార్ ప్రాజెక్టు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఘంటసాల : శయన బుద్ధ విహార్ నిర్మాణాన్ని పూర్తి చేద్దామని, రివైజ్డ్ ఎస్టిమేషన్‌తో తన కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ అధికారులను ఆదేశించారు. ఘంటసాలలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన శయన బుద్ధవిహార్ ప్రాజెక్టు నిర్మాణం నిధుల లేమితో నిలిచిపోయిందన్న విషయాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కలెక్టర్ బాలాజీ దష్టికి తీసుకురాగా, శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తో కలసి కలెక్టర్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీకి ప్రాజెక్టు రూపకర్త రేగుళ్ల మల్లిఖార్జునరావు శయన బుద్ధవిహార్ ప్రాజెక్టు నమూ నాను చూపిస్తూ వివరాలను తెలియ జేశారు. నాలుగు కోట్ల అంచనాలతో 2017 సెప్టెంబరు నెలలో నిర్మాణం ప్రారంభించగా, అప్పటి ప్రభుత్వం మొదటి విడతగా రూ.1.50 కోట్లు మంజూరు చేసిందని, దానికి సంబంధించిన వర్క్ పూర్తయ్యిందని తెలిపారు. ఆ తర్వాత నిధులు మంజూరు కాకపోవటంతో నిర్మాణం నిలిచిపోయిందన్నారు. దీంతో కలెక్టర్ నిర్మాణం పూర్తి చేయటానికి ఎంత అవసరం అవుతుందని ప్రశ్నించగా, సుమారు 5 కోట్ల వరకు అవసరం అవుతుందని మల్లిఖార్జునరావు కలెక్టర్కు వివరించారు. రివైజ్డ్ ఎస్టిమేషన్స్తో జూలై 9వ తేదీన కార్యాలయానికి రావాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాంతాన్ని ఘంటసాలకు చెందిన ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ్ బాబు రెండు ఎకరాల స్థలాన్ని ఉచితంగా ఇచ్చారని జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ కలెక్టర్కు వివరించారు. అనంతరం ఘంటసాలలో ఉన్న బౌద్ధ స్థూపాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు మండలి వెంకట్రామ్, టీడీపీ నేతలు తుమ్మల చౌదరిబాబు, బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్, బెల్లంకొండ అమలేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న భువనేశ్వరి

ఎన్‌టిఆర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన నారా భువనేశ్వరి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌ను ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులలో స్ఫూర్తి నింపాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని విద్యాబోధన, సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భువనేశ్వరి రాక సందర్భంగా చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మోర్ల రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

.విద్యార్థులను అభినందిస్తున్న వెంకట్

కృషి, పట్టుదలతో ఉత్తమ ర్యాంకులు సాధించొచ్చు

ప్రజాశక్తి-గన్నవరం : కృషి,పట్టుదలతో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించవచ్చని వికెఆర్ కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి, కార్యదర్శి జి. ఎస్. ఎల్. ఎన్ ప్రసాద్ అన్నారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాల్లో బైపీసీ,ఎంపీసీ, సీఈసీ బెటర్‌మెంట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం శుక్రవారం కళాశాలలో జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు సాంకేతిక రంగాలలో రాణించేలా స్వయం శక్తిని పెంచుకోవాలన్నారు. బాగా చదువుకోవడంతోపాటు మీ పక్కన ఉన్న విద్యార్థులను కూడా బాగా చదివించడానికి ప్రయత్నించాలన్నారు. మనం ఎదగడంతో పాటు మన స్నేహితులను ఎదగేలా చేయడం మంచి అలవాటు అన్నారు. కార్పొరేట్ కళాశాలలకు పోటీపడేలా చదువుతున్న విద్యార్థులు అందరినీ ప్రత్యేకంగా అభినందించారు. చదువు విషయంలో విద్యార్థులకు ఎప్పుడు యాజమాన్యం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.84,23 లక్షలు

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీల ఆదాయం 84,23,387 రూపాయలు వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. కృష్ణాజిల్లా దేవాదాయ శాఖ తనిఖీ అధికారి కె. శ్రీనివాసరావు పర్యవేక్షణలో శుక్రవారం హుండీలను తెరచి లెక్కింపు ప్రారంభించారు. 90 రోజులకు గాను ఆలయంలోని హుండీలలో గల నగదు 84,23,387 రూపాయలు వెండి 6కేజీలు, 846 గ్రాములు బంగారం, అమెరికన్ డాలర్లు 541 వచ్చినట్లు చక్రధరరావు వెల్లడించారు. పోలీస్ సిబ్బంది ఆలయ సూపర్డెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ సిబ్బంది సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

హుండీ లెక్కిస్తున్న దృశ్యం

నేడు ప్రజాదర్బార్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొల్లు రవీంద్ర శనివారం నుండి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'ప్రజాదర్బార్' కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఈ నేపథ్యంలో టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో ప్రతి శనివారం ఈ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు పార్టీ కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి వినతులు స్వీకరిస్తారని మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపారు. కావున నియోజక వర్గ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా మంత్రిని కలసి వినతి పత్రాలు సమర్పించవచ్చన్నారు. కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధికి దూరంగా గన్నవరం రైల్వేస్టేషన్

●వసతులు లేక ప్రయాణీకుల ఇక్కట్లు ●పాసింజర్ రైళ్లతోనే సరి ●ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగవు

నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం రైల్వే స్టేషన్లో అభివృద్ధికి ఆ మడ దూరంలో ఉంది. రైల్వే అధికారులల నిర్లక్ష్యం వల్ల అభివద్ధి జరగడం లేదనే వాదనుంది. ఈ స్టేషన్లో 5 పాసింజర్ రెళ్ళు ఆగుతాయి. ప్రతిరోజూ సుమారు 700 మంది ప్రయాణికుల రాకపోకలు సాగిస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఒక్కటీ ఆగడం లేదు. ఈ స్టేషన్ ప్రారంభ దశలో సిబ్బంది క్వార్టర్స్ నిర్మించారు. ప్రస్తుతం క్వార్టర్స్ పూర్తిగా శిధి లావస్థకు చేరాయి. వాటిని బాగు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోలేదు.

ప్రజాశక్తి- గన్నవరం : టికెట్ కౌంటర్లో కమర్షియల్ క్లర్క్ లేరు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు వచ్చే సమయంలో విధుల్లో ఉన్న వారు తత్కాల్, జనరల్ టిక్కెట్లు ఇస్తున్నారు. ప్లాట్ ఫారాలపై సరైన షెడ్లు లేవు. ఉన్న షెడ్లుపడిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. వర్షం వస్తే కారిపోతున్నా యి. ప్రయాణికులు కూర్చునేం దుకు సరైన వసతులు లేవు. బెంచీలు విరిగిపోయాయి. తాగేందుకు మంచినీళ్ల లేవు. మరుగుదొడ్లు లే వు. ఆరుబయటకు వెళితే పాములు భయపెడుతున్నాయి. ప్రయాణీకుల వెతలు అధికారులకు పట్టం లేదు.

ఆగని ఎక్స్ ప్రెస్ రైళ్లు

ఈస్టేషన్లో పాసింజర్ రైళ్ళు తప్ప ఎక్స్‌ప్రెస్లు ఆగడం లేదు. ఎక్స్‌ప్రెస్లు ఆపాలని ప్రయాణికులు కోరుతున్నా పట్టించుకునే వారు లేరు. రోజు పది ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళు _న్నాయి. వైజాగ్, కాకినాడ, రాజమండ్రి, ఇతర ఎక్స్‌ప్రెస్ ఆపడం లేదు. రైల్వే స్టేషన్ అభివద్ధితో పాటు ఎక్స్‌ప్రెస్ రైళ్ల గురించి ప్రజాప్రతినిధులు అడగటం లేదని అంటున్నారు. ఎంతోగొప్ప పేరున్న రైల్వే స్టేషన్ కు సరైన ఆదరణ ఉండటం లేదని చెబుతున్నారు. గన్నవరం పట్టణానికి దూరంగా రైల్వేస్టేషన్ సుమారు రెండు కిలో మీటర్ల ఉంది. రైల్వే స్టేషన్ కు ప్రయాణికులు రావాలంటే ఆటోలు ఎక్కాల్సి వస్తుంది. రాత్రిళ్ల ఆటోలు రావడం లేదు. దీంతో ప్రయాణికులు స్టేషన్కు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. ఎక్స్‌ప్రెస్‌లు ఆగితే ప్రయాణికులు పెరుగుతారని తెలిసినా అధికారులు అలక్ష్యం వహిస్తున్నారు. ప్రత్యేక వాహనాల్లో స్టేషన్‌కు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని జనాలు చెబుతున్నారు. రైలు టిక్కెట్ ధర లు తక్కువగా ఉన్నా ప్రయాణికుల ఆదరణ ఉండటం లేదని చెప్పారు. ఆటో వాలాలు రూ.50 నుంచి రూ.100 వసూలు చేయడంతో ఎవ్వరూ స్టేషన్ కు వెళ్లడం లేదు.

అభివద్ధి లేనట్లేనా..

నవ్యాంధ్ర రాజధానికి దగ్గరలో ఉన్న గన్నవరం రైల్వే స్టేషన్ అభివద్ధి లేనట్లేనా అన్న అనుమానం కలు గుతోంది. ఎయిర్పోర్టు జాతీయ స్థాయికి ఎదిగినా రైల్వే స్టేషన్ పట్టించుకోవడం లేదని అంటున్నారు. వైజాగ్, రాజమండ్రి, తణుకు, కాకినాడ, ఇతర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఇక్కడ ఆగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం తక్షణంగా ఉంది. కోట్ల రూపాయలతో అభివద్ధి పనులు చేస్తున్న రైల్వేశాఖ గన్నవరం స్టేషన్ పట్ల నిర్లక్ష్యం చూపుతోంది. ఏళ్లు గడుస్తున్నా దీనికి గురించి పట్టించుకునే వారే కనిపించడం లేదు. ఎంపి కేశినేని చిన్ని ఇప్పటికై నా ఈ స్టేషన్పై దష్టి పెట్టాలని కోరుతున్నారు.

రైల్వే స్టేషన్ పై తగిన శ్రద్ధ లేదు. ఏసుబాబు

విమానాశ్రయం పట్ల ఉన్న శ్రద్ధ రైల్వే స్టేషన్ అభివద్ధిపై లేకపోవడం బాధాకరం. సామాన్యులు, మధ్య తరగతి అధికంగా ప్రయాణించేది రైళ్లలోనే. రైళ్లు ఆగే స్టేషన్లో కనీన సదుపాయాలు లేకపోవడం సరి కాదు. అధికారులు మౌళిక వసతుల గురించి చర్యలు చేపట్టాలి. అప్పుడు ప్రయాణికుల సంఖ్య పెరుగు తోంది.

ఎక్స్ ప్రెస్ ఆగకుంటే ఎలా?: నాగేంద్రబాబు

ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగకుంటే స్టేషన్కు వెళ్లి ఉపయోగం ఏమిటీ. ప్రతిరోజూ వందలాది మంది వైజాగ్, తిర పతి, కాకినాడ, రాజమండ్రివెళ్తుంటారు. వారంతా రైలుఎక్కాలంటే విజయవాడ, ఏలూరు వెళ్లాల్సి వస్తుంది. గన్నవరం స్టేషన్లో ఎక్స్‌ప్రెస్లు ఆపితే ఇబ్బందులు ఉండవు.

దెబ్బతిన్న షెడ్డు

రోజువారీ కార్యక్రమాలను ఉల్లాసంగా నిర్వహించాలి

అనిల్ న్యూరో సెంటర్‌లో ఉచిత మెడికల్‌క్యాంపు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రతి పని ఒత్తిడి కారణంగా నిత్యం తీవ్ర ఆందోళనలను, మానసిక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారని అయితే ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉంటూ చేసే పనులను సమర్థవంతంగా చేయాలని ప్రముఖ న్యూరాలజిస్టు అనిల్‌న్యూరో అండ్ ట్రామా కేర్ సెంటర్ అధినేత డాక్టర్ అనిల్ కుమార్ దేవనబోయిన తెలిపారు. చుట్టుగుంట ఏలూరురోడుడ సిగ్నల్స్ వద్ద గల అనిల్ న్యూరో అండ్ ట్రామా సెంటర్‌లో మెడికల్ రిప్రజంటేటివ్స్, అండ్ డిస్ట్రిబ్యూటర్స్‌కు ఉచిత మెడికల్ క్యాంపును శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ నిత్యం పని ఒత్తిడి కారణంగా అనేక సమస్యలతో ఆందోళన చెందుతున్నారన్నారు. అయితే ప్రతి ఒక్కరూ ఒక్క నిముషం ఆలోచించి చేసే పనిని సంతోషంగా చేస్తే ఎటువంటి సమస్యలు ఉండవని సూచించారు. అలాగే ప్రతి రోజువారి కార్యక్రమాలను ఉల్లాసంగా ఏవిధంగా చేయాలో వివరించారు. అనంతరం సిబిపి, ఆర్‌బిఎస్, కొలెస్ట్రాల్, ఇసిజి, ఫైబ్రోస్కాన్ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్సు ఉంటేనే నర్సరీలు నిర్వహించాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి నర్సరీకి విత్తన లైసెన్సు ఉంటేనే నర్సరీ నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఉద్యానవన శాఖ మండల అధికారి సోహైల్ అహ్మద్ ఆధ్వర్యంలో నర్సరీ యజమానులకు అవగాహన సదస్సు జరిగింది. ఊటుకూరులో జరిగిన ఈ కార్యక్రమంలో బాలాజీ పాల్గొని మాట్లాడుతూ, నర్సరీ నిర్వాహకులు ఏడు రకాల రికార్డులను నమోదు చేయాలని తెలిపారు. అంతేకాదు ప్రతి నర్సరీ వద్ద పూర్తి అడ్రస్‌తో లైసెన్స్ నెంబర్‌తో కూడిన సమాచార బోర్డును ఏర్పాటు చేయాలని, నాణ్యమైన విత్తనాలను మాత్రమే వాడాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, తదితర నర్సరీ చట్టాల గురించి వివరించారు. ఈ అంశాలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏవో బి.సాయి శ్రీ,

మాట్లాడుతున్న బాలాజీ కుమార్

తిరువూరు ఉద్యానవన శాఖ ఏడిఏ కెనడి, ఎన్టీఆర్ జిల్లా నర్సరీ యజమానుల సంఘ ప్రతినిధి అనిల్ కుమార్ నర్సరీ యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 49 నర్సరీలు ఉండగా అన్నింటికీ అన్ని సదుపాయాలు సంపూర్తిగా ఉన్నట్లు ఈ సందర్భంలో అధికారులు పేర్కొన్నారు.

రసాభసగా పంచాయతీ బోర్డు సమావేశం

ప్రజాశక్తి - మైలవరం : పంచాయతీలో పనిచేసే కార్మికులకు రోజువారి వేతనం రూ.360లు టెండర్‌ను ఆమోదించటం కోసం సర్పంచి మంజు భార్గవి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మైలవరం పంచాయతీ బోర్డు అత్యవసర సమావేశం రసాభసగా మారింది. సమావేశం ప్రారంభం కాగానే 12వ వార్డు సభ్యుడు చిట్టిబాబు, 18వ వార్డు సభ్యుడు రమేష్ కుమార్‌లు కలుగజేసుకొని గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని, టెండర్ల విధానంతో కార్మికులు నష్టపోతున్నారని ముందుగా వీటి గురించి చర్చించాలని పట్టుబట్టారు. సభలో సమస్యలను చర్చించకపోతే సమావేశాలు ఎందుకని సభ్యుడు చిట్టిబాబు పోడియం వద్దకు దూసుకెళ్లారు. దీంతో సభ్యుల మధ్య తోపులాట జరిగి సభలో కొంతసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. చిట్టిబాబు సంతకాలు చేసే పుస్తకాన్ని విసిరి కొట్టడంతో మినిట్స్ రాసే సీనియర్ అసిస్టెంట్ చింతలమ్మకు తగిలి స్వల్ప గాయాలయ్యాయి. చిట్టిబాబు మరికొందరు అధికార పార్టీకి చెందిన వార్డు సభ్యులు గందరగోళం

వాదోపవాదాలు చేసుకుంటున్న దృశ్యం

సృష్టించారు. సభ్యుల వాదోప వాదాలు మధ్యనే పత్తిపాటి రాజేష్ అనే వ్యక్తి కార్మికులు ఒక్కొక్కరికి రూ.360 వేతనం, మొత్తం 72 మంది కార్మికులకు ఒక రోజుకు రూ.25,920 చొప్పున కోడ్ చేసిన కాంట్రాక్టు లేబర్ టెండర్‌ను జూలై ఒకటో తేదీ నుండి నిర్వహించటానికి ఎలాంటి అభ్యంతరం లేదని సభలో తీర్మానం ప్రవేశపెట్టక మెజార్టీ సభ్యులు ఆమోదం తెలుపుతూ సంతకాలు చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎమ్‌డి రఫీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేడు లోక్ అదాలత్

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కె.మోతిలాల్ తెలిపారు. రాజీ చేసుకోవడానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలని కక్షిదారులు సూచించారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పసుపులేటి సతీష్, చలమల సౌందర్య పాఠశాలలో చదివే 60 మంది పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ బుక్స్, విద్యార్థులందరికీ పెన్సిళ్ళు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి.సిహెచ్.వెంకటేశ్వర్లు, దర్శి నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, సౌందర్య, గ్రామపెద్దలు, ఉపాధ్యాయుడు కె వి రత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

వత్సవాయి : భీమవరం జిల్లా హైస్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రావు- లీలామణి వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. శుక్రవారం విద్యార్థుల సమక్షంలో వివాహ వార్షికోత్సవం జరుపుకున్నారు. ఆ సందర్భంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, పంపిణీ చేశారు.

శ్రీ తుల్జా భవానీ వార్షికోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలోని శ్రీ తుల్జా భవాని అమ్మవారి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు, ట్రస్టీ బాణావత్ కుబియా నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ జిగురు శ్రీ నివాస మూర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, హోమం, విశేషాలంకరణ చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు.

సిఎంను కలిసిన పెండ్యాల

ప్రజాశక్తి - నందిగామ : బ్రాహ్మణ కార్పొరేషన్ నందిగామ నియోజకవర్గం మాజీ కన్వీనర్ పెండ్యాల సుబ్బారావు శుక్రవారం ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గంలో బ్రాహ్మణుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని తెలిపారు. దానికి బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా తన వంతు కృషి చేశానని సుబ్బారావు తెలిపారు. చంద్రబాబును కలిసిన వారిలో బ్రాహ్మణ సంఘ నందిగామ నాయకులు రాజా హనుమంతరావు నందిరాజు, సన్నిధానం కిషోర్ శర్మ,ములుగు కిరణ్, కృష్ణమూర్తి, శర్మ, ప్రకాష్ నందిరాజు, వంగర రాజశేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్ ప్రారంభించాలి

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, హాస్టల్స్ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైన మైలవరంలోని బాలికల హాస్టల్‌ను ఇంత వరకు నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం.చరణ్, ఉపాధ్యక్షులు పి సాయి అన్నారు. 2009-10 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థులు చదువుకోవడానికి మైలవరం నియోజకవర్గ కేంద్రంలో బాలికల హాస్టల్‌లో ఏర్పాటు చేశారు. కానీ ఈ ఏడాది మైలవరం నుండి గొల్లపూడికి బాలికల హాస్టల్‌ను తరలిస్తున్నారని అధికారులు తెలియజేయడంతో మైలవరంలోనే బాలికల హాస్టల్‌ను ఉంచాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అధికారులకు గతంలో వినతిపత్రం అందజేశారు. శుక్రవారం బాలికల హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో బాలికల హాస్టల్ ఉంటే నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మైలవరం చుట్టుపక్కల ప్రాంతాల వారు ఎంతోమంది నిరుపేదలున్నారన్నారు. అధికారులు స్పందించి బాలికల హాస్టల్ మైలవరంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

న్యాయవాదులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : భారతదేశంలో బ్రిటిష్ కాలం నాటి చట్టాన్ని రద్దు చేస్తూ కేంద్రంలో ప్రభుత్వం మూడు క్రిమినల్ కొత్త చట్టాల్ని జూలై 1వ తేదీ నుండి అమలు చేస్తున్న దృష్ట్యా ఈ చట్టాలపై అవగాహన కోసం ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి సౌజన్యంతో మైలవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు శుక్రవారం మైలవరం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శివ పార్వతి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, భారతీయ సాక్ష్యచట్టం 1న స్థానంలో భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ సాక్ష్య అధ్యయనం 2023 లను జూలై 1 నుండి అమలు చేయనున్నారని, అందువల్ల న్యాయవాదులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎడి ప్రసాద్, వీటి కిషోర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పలుచోట్ల ప్రజాదర్బార్

ప్రజాశక్తి - గంపలగూడెం : తమ కళాశాల విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం తిరువూరులో జరిగిన ప్రజాదర్బార్‌లో వినతిని సమర్పించినట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.అనురాధ తెలిపారు. దీర్ఘకాలికంగా కళాశాల అనుబంధ వసతిగృహం లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య రోజురోజుకి తగ్గిపోతుందన్నారు. మండల వైశాల్యం పెద్దదిగా ఉండడంతో విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని వినతిలో పేర్కొన్నారు. తమ కళాశాల ఆవరణలో అవసరమైనంత ప్రభుత్వ భూమి ఇమిడి ఉందని దానిని వినియోగించి, హాస్టల్ భవనాన్ని నిర్మించాలని కోరినట్లు చెప్పారు. అప్పటివరకు ఈ ఏడాది విద్యా సంవత్సరం కుంటుపడకుండా పక్కనే ఉన్న స్థానిక మోడల్ కళాశాల, ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ (బాయ్స్) హాస్టల్లో కొంతమందికైనా సౌకర్యం కల్పిస్తే తమ విద్యార్థులు తాము అందించే విద్యను అందుకుంటారని వివరించారు. పై విషయాలను పరిశీలించి, తమకు న్యాయం చేయాలని అందులో కోరినట్లు వివరించారు. **తిరువూరు :** ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరులోని తన నివాసం వద్ద గురువారం చేపట్టిన ప్రజాదర్బార్‌లో పలువురు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజాదర్బార్ వివిధ సమస్యలను ఎమ్మెల్యేగా చెప్పుకునేందుకు ఉదయం నుండి ప్రజలు వచ్చారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం మండలంలోని టీ గన్నవరం గ్రామంలోని రామాలయం ఆలయ కమిటీకి అన్నదాన నిమిత్తం రూ.30 వేల రూపాయల చెక్కును మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా శుక్రవారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కోయసుధ మాట్లాడుతూ అన్నదాన నిమిత్తం పలువురికి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ బండారు వెంకటరావు, టి.గన్నవరం గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు

ప్రజాశక్తి - తిరువూరు : ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అందజేశారు. స్థానిక నివాసంలో గురువారం ముగ్గురు విద్యార్థినులకు ఎమ్మెల్యే అందజేశారు. పేదరికంతో చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో వీటిని ఇచ్చినట్లు టిడిపి నాయకులు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

నీటి పరీక్షలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రజలకు శుద్ధమైన నీటిని అందించేందుకు ప్రతి మూడు నెలలకు నీటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఈవో జి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా టౌన్ పరిధిలోశుక్రవారం రామాలయం, ప్రధాన రహదారి తదితర ప్రాంతాల్లో పలుచోట్ల మంచినీటి పరీక్షలు నిర్వహించారు. క్లోరిన్, ఫ్లోరిన్ హార్డ్‌నెస్, ఆల్ కాలిటీ, ఇనుము, నైట్రేట్ రేసిడివల్, ఫ్లోరిన్ తదితర పరీక్షలను చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం వర్షాకాల సమయం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీనివాస్ రెడ్డి వివరించారు. నీటి పరీక్ష నిపుణులైన గద్దల నాగేశ్వరరావు, ముత్యాల గోపాలకృష్ణ ఈ నీటి పరీక్షలు చేశారు.

విశ్రాంత ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు : దాదాపు మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు అమూల్యమైన సేవలు అందించి, ఇటీవల పదవీ విరమణ చేసిన జొన్నాడ రాంబాబును జన విజ్ఞానవేదిక (జెవివి) ఆయన స్వగృహంలో సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్, నాయకులు డి. సుదర్శన్, ఎం.సుధాకర్, పి.శీనయ్య, పి.శోభన్ బాబు, ఎం.ఇమాన్యుయేల్, పి. వెంకటస్వామి, ఎం.రాం ప్రదీప్, ప్రసాద్, మాధవి, భరత లక్ష్మి, సమతా విభాగం కన్వీనర్ ఉషారాణి, యూటీఎఫ్ తిరువూరు మండల ప్రధాన కార్యదర్శి పి.నాగేశ్వరావు పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి ఫ్రాడ్ ఇన్సూరెన్స్ పథకం ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డిజిటల్ కమ్యూనికేషన్ మోసాల నుండి వినియోగదారులకు మెరుగైన రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో హెచ్‌డిఎఫ్‌సి ఆర్గో సంస్థ సహకారంతో ఫ్రాడ్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని హెడిఎఫ్‌సి సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ డిజిటల్ ఆర్థిక మోసాలు గత మూడు సంవత్సరాలలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయని వాటిని నిర్మూలించడానికి వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా సైబర్ మోసాలను ఎదుర్కొనేందుకు ట్రూకాల్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఆర్గో సంస్థతో తాము అందించే సేవల ద్వారా వినియోగదారులు మోసాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు.

గాజువాక ఎంఎల్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ నాయకులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర బిసి నాయకులు డాక్టర్ చింతాడ బ్రహ్మానంద రావు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పదవీ ప్రమాణస్వీకార మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ నాయకులు పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రుల రాజధాని అమరావతి నిర్మాణానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం తన వంతు సాయం అందిస్తుందని బ్రహ్మానందరావు తెలిపారు.

స్వచ్ఛ సుందరవనంను సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలోని స్వచ్ఛ సుందరవనాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి సందర్శించారు. అక్కడ చేపట్టిన వర్మి కంపోస్టు, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే కార్యక్రమాలను పరిశీలించారు. అక్కడ గత 10 సంవత్సరాలుగా జరుగుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్లు డి ఆర్ కే ప్రసాద్ , సతీమణి డా.పద్మావతి, సర్పంచ్ కష్ణకుమారి జిల్లా కలెక్టర్ కు వివరించారు. శాసనసభ్యులు మండల ప్రసాద్ మండలి బుద్ధప్రసాద్ సహకారంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టి దేశస్థాయిలో మంచి గుర్తింపు సాధించామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.

బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలను పునః ప్రారంభించాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : నూతన టిడిపి రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలను పునఃప్రారంభించి బిల్డింగ్ కార్మికులను ఆదుకోవాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ ఇబ్రహీంపట్నం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల వెంకటేశ్వరరావు పల్లెకంటి వీరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారని పనులు లేక ఇసుక లేక వలసలు వెళ్ళి ఆత్మహత్యలకు చేసుకున్నారని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకను ప్రజలకు అందించి భవన నిర్మాణ కార్మికులకు పని కల్పించాలని వారు కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు బోర్డు ద్వారా కార్మికులకు పెండింగ్ క్లైములు అందజేయాలన్నారు. లేబర్ కమిషనర్లకు ఆదేశాలు ఇవ్వాలని నేటికీ పిల్లల పెళ్లిళ్ల, పనులు వద్ద ప్రమాదాలు జరిగి చేతులు కాళ్ల కోల్పోయిన, చనిపోయిన భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లైములు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు జి.శ్రీకాంత్, షేక్ ఫిరోజ్, ఎం.రాజా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నిలిచిన ఆర్‌టిసి బస్సు

- ప్రయాణీకుల ఇక్కట్లు

ప్రజాశక్తి-గుడివాడరూరల్: కాలం చెల్లిన బస్సులు, డొక్కు బస్సులతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయాలంటేనే ప్రయాణీకులు భయపడుతున్నారు. సురక్షిత ప్రయాణం కోసం ప్రయాణీకులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తుండటంతో కొన్ని సందర్భాలలో అవి మొరాయించి ప్రయాణీకులకు చుక్కలు చూపిస్తున్నాయి. బంటుమిల్లి నుంచి గుడివాడ వస్తు మల్లాయపాలెం గేటు వద్ద శుక్రవారం ఉదయం ఓ బస్సు ఆగిపోయింది. బస్సు ఇంజన్‌కు వెనుక టైరుకు అనుసంధానంగా ఉన్న రాడ్డు ఊడిపోవడంతో బస్సు రోడ్డు పైనే నిలిచిపోయింది. ప్రయాణీకులు కొంత మంది ఆటోలో గుడివాడ బయలు దేరి వెళ్లారు. బైపాస్ రోడ్డులో పెద్ద పెద్ద గోతులు పడటం వలన రోజుకు ఒక బస్సు ఆగిపోతుందని బస్సు డ్రైవర్ చెబుతున్నారు. మరోక బస్సు ఏర్పాటు చేసి ప్రయాణీకులను గుడివాడ బస్టాండ్‌కు చేరుస్తామని డ్రైవర్ చెప్పారు. చంటి పిల్లతో ఉన్న మహిళా ఆసుపత్రికి వెళ్లాలని ఆలస్యం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణీకుల ఆసౌకర్యానికి తావీవ్వకుండా ప్రభుత్వం ఆర్టీసీ సంస్థపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంస్థ మనుగడకు ముప్పు వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

రోడ్డుపై నిలబడిన ప్రయాణీకులు

కాల్వల్లో గుర్రపుడెక్క తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడరూరల్: గుడివాడ నియోజకవర్గంలో అన్ని పద్రాన మంచినీటి కాలువలు, సాగునీటి కాలువల్లో పెరిగిన గుర్రపుడెక్కతో నీళ్లు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుడివాడ సిపిఎం కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గుడివాడ మండలంలోని దొండపాడు ఛానల్, మోటూరు ఛానల్, మల్లాయపాలెం వద్ద ఉన్న పంట బోదెలను రైతులతో కలసి పరిశీలించారు. వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సాగునీరు ప్రధానం కాగా ఇప్పటి వరకు ఏ పంట కాలువ, మంచినీటి కాలువలు శుభ్రం చేయాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దొండపాడు ఛానల్‌లో అయితే కోడి వ్యర్థాలు, జంతు కళేభరాలు, ఇతర వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతూ ఎండిపోయి ఉందన్నారు. ఆ ఛానల్ ద్వారానే దిగువ ప్రాంతాలకు వారికి సాగు, తాగునీరు వెళాతాయని ఇటువంటి పరిస్థితి ఉంటే ఆనీరు వాడుకున్న, తాగినా ప్రజలు అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. మల్లాయపాలెం పంటబోదెలలో తూటుకాట మేటలు వేసి ఉండటాన్ని ఆయన పరిశీలించారు. గత ఐదు ఏళ్ల పాలకులు తాగు,సాగు నీటి కాలవల పై సరియైన ప్రణాళిక లేకపోవడం వలనే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. యుద్ద ప్రాతిపథికన ప్రభుత్వం సాగు, తాగు నీటి కాలువలను బాగు చేయాలని కోరారు.

దొండపాడు ఛానల్ దుస్థితి చూపుతున్న ఆర్‌సిపి రెడ్డి

సమస్యల పరిష్కారానికి చర్యలు : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలోని 36 వార్డుల పరిధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ఎంఎల్ఏ కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పురపాలక సంఘ అధికారు లతో రివ్యూ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైన దష్ట్యా డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వార్డుల వారీగా డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనుల నివేదికలను మున్సిపల్ ఏఈలను అడిగి తెలుసుకున్నారు. సిల్ట్ ను తరలించే వాహనాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చేసే కషికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ఈ రివ్యూ సమావేశంలో కమిషనర్ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ ఎం.ఈ విజయదుర్గ, డిఇ ప్రవీణ్, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పురపాలక సంఘ ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

నూరుశాతం పింఛన్లు పంపిణీ చేయాలి : జూలై 2వ తేదీ సాయంత్రానికల్లా నూరు శాతం పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చెప్పారు. గుడివాడ పట్టణంలోని తన కార్యాలయంలో మున్సిపల్ మండల పరిషత్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రివ్యూ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పెన్షన్ల పంపిణీపై అధికారులు తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే సచివాలయ కార్యదర్శులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లే పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు.

మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి- వన్‌టౌన్ : ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని, ఏ స్థాయి వ్యక్తులైన శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాల్సిందే అని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పష్టం చేశారు . సుజనా చౌదరి ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురం చెరువు సెంటర్‌కు చెందిన రామచంద్ర ప్రసాద్‌ను కుమ్మరిపాలెం ప్రాంతానికి చెందిన శివ మణికంఠ గురువారం రాత్రి కష్ణలంక స్టేషన్ పరిధిలో బందావన్ కాలనీలో హత్య చేయడాన్ని సుజనా చౌదరి తీవ్రంగా ఖండించారు. రామచంద్ర ప్రసాద్‌ను హత్య చేసిన శివ మణికంఠపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకి సూచించారు. బాధిత రామచంద్ర ప్రసాద్ కుటుంబానికి అండగా నిలుస్తామని ఆ కుటుంబ సభ్యులకు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి భరోసా ఇచ్చారు.

శ్రీరామప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటాం : టిడిపి నాయకులు దూండి రాకేష్

విజయవాడలో జనరల్ స్టోర్ నడుపుకుంటూ వ్యాపారం చేసుకుంటున్న కంకిపాటి శ్రీరామ ప్రసాద్‌ను నిన్న మణికంఠ అనే అతను కత్తితో నరికి చంటపం బాధాకరమని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్, గురునాథం తెలిపారు. శుక్రవారం దూండీ రాకేష్ శ్రీరామ ప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి పెద్ద అమ్మాయికి ఉద్యోగం మరియు వారి చిన్న అమ్మాయి చదువుకి ఆర్థిక సాయం టిడిపి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. అలానే ఆ హంతకుడికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

శ్రీరామప్రసాద్ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : వైసిపి నాయకులు ఆసీప్ :

గత రాత్రి బందావన కాలనిలో అత్యంత కిరాతకంగా హత్యకి గురైన విద్యాధరపురం చెరువు సెంటర్‌కి చెందిన కంకిపాటి రాంప్రసాద్ భౌతికకాయాన్ని వైఎస్‌ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి షేక్ ఆసిఫ్, 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు దుర్గారావు రత్న కుమారి, 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ సందర్శించి నివాళలు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించంచారు. నిందుతుడిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలను పునరావతం కాకుండా చూడాలని పోలీసు అధికారులను షేక్ ఆసిఫ్ కోరారు.



శ్రీరామప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న దూండీ రాకేష్

దివిసీమ పర్యాటకాభివృద్ధికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-అవినగడ్డ : దివిసీమ ప్రాంత పర్యాటక అభివద్ధికి కషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని నాగాయలంక లో నిర్మిస్తున్న జల క్రీడల శిక్షణ కేంద్రం ఫుడ్ కోర్టును ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా జల క్రీడల కేంద్ర ప్రాధాన్యత గురించి ఎమ్మెల్యే కలెక్టర్‌కు వివరించారు ఈ సందర్భంగా జాతీయస్థాయి పథకాలు సాధించిన బాలికలను కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి, శర్మ ఇన్చార్జ్ ఆర్డిఓ శ్రీదేవి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి ఘంటసాల : ఒకే స్థలానికి రెండు పొజిషన్ సర్టిఫికెట్లను అప్పటి తహసీల్దార్ బి.రామానాయక్ మంజూరు చేయగా, ఆ సమస్య చిలికి చిలికి పెద్దదిగా మారుతూ ప్రస్తుతం పని చేస్తున్న రెవెన్యూ అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ విషయాన్ని శుక్రవారం ఘంటసాలలోని శయన బుద్ధ విహార్ ప్రాజెక్టును పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ డికె.బాలాజీకి మొదట పొజిషన్ సర్టిఫికెట్ పొందిన మహిళ కొడాలి విజయలక్ష్మి వివరించారు. ఘంటసాల మండలం దేవరకోట గ్రామ శివారులో ఉన్న లే అవుట్లో రెండు సెంట్ల స్థలాన్ని విజయలక్ష్మికి కేటాయించారు. ఈ విషయమై అప్పటి తహసీల్దార్ బి.రామా నాయక్ పొజిషన్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో మరో వ్యక్తి కూడా తనకు పొజిషన్ సర్టిపికెట్ ఇచ్చారని చెబుతూ ఆ స్థలంలో ఆక్రమంగా షెడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో విజయలక్ష్మి స్పందనలో అర్జీలు దాఖలు చేసినా, అధికారుల చుట్టూ తిరిగినా స్పందన లేకపోవటంతో కలెక్టర్ దష్టికి తీసుకెళ్లింది. ఈ విషయమై స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కరించాలని తహసీల్దార్ విజయలక్ష్మికి ఆదేశించటంతోపాటు మీ సమస్య తప్పక పరిష్కారమవుతుందని చెప్పారని విజయలక్ష్మి తెలిపింది.

రమ్యకృష్ణకు నివాళి

ప్రజాశక్తి-ఉంగుటూరు : గత ప్రభుత్వ పాలనపై ఎదురొడ్డి పోరాడిన ధైర్యశాలి మండవ రమ్యకష్ణ అని జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండలం పెద్దావుటపల్లి గ్రామంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకష్ణ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు దాసరి వెంకట బాలవర్ధన రావు, క్రష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, బచ్చుల బోస్ , యార్లగడ్డ సతీష్ దంపతులు, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు చలమలశెట్టి రమేష్, పొదిలి దుర్గారావు, టిడిపి నాయకులు ఆళ్ళ ఆనోక్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రమ్యకష్ణ భర్త శ్రీకాంత్ ను ఫోన్ లో పరామర్శించి ధైర్యం చెప్పారు.

భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న సిపిఎం బృందం

విజ్ఞాన కేంద్రాన్ని పరిశీలించిన నేతలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలో నిర్మిస్తున్న బొగ్గవరపు వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రాన్ని శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, కె.సుబ్బరావమ్మ, జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.సైదులు పరిశీలించారు. భవనాన్ని నిర్మాణ పనుల పురోగతని పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, బి.రాము, మండపూడి చంద్రశేఖర్, కంచర్ల కొండయ్య, పాల్గొన్నారు.

కేన్సర్ బాధితురాలు నాగమణికి పరామర్శ

కేన్సర్‌తో బాధపడుతున్న సిపిఎం వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామ సహాయ కార్యదర్శి కంచర్ల నాగరాజు భార్య నాగమణిని సిపిఎం నేతలు పరామర్శించారు. ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

ఎంఎల్‌ఎ వద్దకు చేరిన ఫ్లెక్సీల పంచాయతీ

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలో ఫ్లెక్సీల తొలగింపు కార్యక్రమంతో టిడిపి నాయకుల మధ్య వివాదం నెలకొని ఉద్రిక్తతకు దారి తీయడంతో ఆ పంచాయతీ కాస్త శుక్రవారం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వద్దకు చేరింది. మైలవరం ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ గెలిచిన తర్వాత ఈనెల 26వ తేదీన సాయంత్రం మైలవరంలోని ఆయన కార్యాలయానికి వస్తున్న సందర్భంలో తెలుగు యువత నాయకుడు లంక లితీష్ ఆధ్వర్యంలో మైలవరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పాత పోలీస్ స్టేషన్ కార్యాలయం టీ హౌస్ వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని గురువారం తొలగించడంతో అది కాస్త రెండు సామాజిక వర్గాల మధ్య వివాదంగా మారింది. టిడిపిలోని టిడిపిలోని లంక లితీష్, కటారి ఉమామహేశ్వరరావు రెండు వర్గాలుగా విడిపోయి గొడవలకు దిగారు. దీంతో గంటకు పైగానే మైలవరంలో ఉద్రిక్తత నెలకొంది. మైలవరం సర్కిల్ లోని మైలవరం, జి కొండూరు, రెడ్డిగూడెం, విసన్నపేట ఎస్సైలు సిబ్బందితో రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. శుక్రవారం ఎలాంటి గొడవలు జరగకుండా కటారి ఉమా, లంక లితీష్ ల ఇంటి వద్ద పోలీసులు పహారాగా నుంచున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటి నుంచి బయటి రాకుండా పోలీసులు వారి ఇళ్ళవద్దే ఉన్నారు. పలు చోట్ల పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఉమా కార్యాలయానికి ఆయనను రానీకుండా పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లితీష్, ఉమా వసంతను కలవడంతో ఇద్దరూ కలిసి పని చేసుకోవాలని సూచించినట్లు సమాచారం.

జర్నలిస్టు శ్రీనివాసరావుకు నివాళి

ప్రజాశక్తి - వీరులపాడు : జర్నలిస్టు తాళ్ల శ్రీనివాసరావు గుండెపోటుతో గురువారం మృతి చెందారు సమాచారం మేరకు శ్రీనివాసరావుకు భార్య, కుమార్తె ఉన్నారు. శ్రీనివాసరావు జర్నలిస్టుగా ఈ ప్రాంతంలో మంచి పేరు తెచ్చుకున్నారు జుజ్జూరు గ్రామంలో ఉన్న ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. విషయం తెలుసుకున్న నందిగామ ఎంఎల్‌ఎ సౌమ్య, ఎమ్మెల్సీ మొండితో అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జగన్ మోహన్‌రావు శుక్రవారం శ్రీనివాసరావుకు నివాళులర్పించారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. జర్నలిస్టు నాయకులు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి విలేకరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

మ్యాక్స్‌షోరూమ్‌లో అద్భుత ఆఫర్లు

- రూ.399 నుండి అన్ని బ్రాండెడ్ వస్తువులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మ్యాక్స్ ఫ్యాషన్ అదిరిపోయే మాన్యా సేల్‌ను ప్రారంభించినట్లు షోరూమ్ ప్రతినిధి కె.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్న ఫ్యాషన్ ప్రియుల కోసం మ్యాక్స్ మాన్యా సేల్‌ను రూ.399ల నుండి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మరెక్కడా లేని విధంగా ఫ్యాషన్ ప్రయాణాన్ని అద్భుతమైన ఆఫర్లతో అందిస్తుందన్నారు. స్టైలిష్ ఫ్యాషన్‌ను ఎంతగానో ఇష్టపడేవారు ఈమ్యాక్స్ మాన్యా సేల్ ఆఫర్లతో థ్రిల్‌ను అనుభవించవచ్చని తెలిపారు. అన్ని రకాలైన బ్రాండెడ్ ఐటెమ్స్‌పై ఆఫర్లు ఉంటాయని తెలిపారు. అతి తక్కువ ధరలలో అదిరపోయే కలెక్షన్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

నేడు కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన స్థానం టైం స్కేల్ ఉద్యోగి, సిఐటియు యూనియన్ నాయకులు పిట్టల కోటేశ్వరరావు శనివారం ఉద్యోగ విరమణ చేయనున్నారు. 1991 మే 26న గరికపాడు ఎన్.జి.రంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. 33 సంవత్సరాలు పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. కార్మికులకు అండగా ఉంటూ అనేక ఆందోళనలు, పోరాటాలలో పాల్గొన్నారు. 1996 నుండి 2019 వరకు ఏకధాటిగా 24 సంవత్సరాలు పాటు గరికపాడు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధనా స్థానం టైం స్కేల్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షుడిగా కొనసాగారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధనా స్థానం టైం స్కేల్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కార్మికులకు పనులు అప్పగిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉండేవాడు.

కొత్తగా ఎనిమిది అతిసార కేసులు నమోదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రి, షేర్ మహమ్మద్‌పేట ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం కొత్తగా ఆరు అతిసార కేసులు నమోదయ్యాయి. జగ్గయ్యపేటలో మిట్టగూడెంనకు చెందిన ఆశా వర్కర్ లింగనబోయిన ఉమామహేశ్వరి, సానికొమ్ము ప్రసన్న, షేర్ మహ్మద్‌పేటకు చెందిన కొజ్జా కీర్తి చికిత్స నిమిత్తం చేరారు. అలాగే షేర్ మహమ్మద్‌పేట ఆస్పత్రిలో సిమ్మసత్తి నాగమ్మ, వేటూరి రవి, షేక్ మస్తాన్ వలీ చికిత్స పొందుతున్నారు. దీంతో జగ్గయ్యపేట నియోజకవర్గంలో అతిసార కేసులు శుక్రవారం నాటికి 120కి పెరిగింది. వీరిలో 100 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం 10 మంది చికిత్స పొందుతున్నారు. షేర్ మహమ్మద్ పేట ఆస్పత్రిలో నలుగురు చికిత్స పొందుతున్నారు. ఇద్దరు మరో ఆస్పత్రికి రిఫర్ చేశారు. నలుగురు కోలుకుని డిశ్చార్జి అయ్యారు.

వత్సవాయిలో కొత్తగా రెండు అతిసార కేసులు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని డబ్బాకుపల్లి, వత్సవాయి, వేముల నర్వ, చిట్యాల, మక్క పేట, భీమవరం, గోపినేనిపాలెం, పెద మోదుగుపల్లి, చిన్న మోదుగ పల్లి, మంగోల్లు దేశ్ పాలెం తదితర గ్రామాల్లో అతిసార కేసులు పెరుగుతూనే ఉన్నాయి. మండల కేంద్రమైన వత్సవాలులో 30 మందికిపైగా అతిసార బారిన పడగా 28 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. మరో ఇద్దరు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం మరో రెండు కేసులు వత్సవాయి పిహెచ్‌సికి వచ్చాయి. వత్సవాయి గ్రామానికి చెందిన మల్లేశ్వరి, చిట్యాల గ్రామానికి చెందిన భూక్య అనూష ఇక్కడ చికిత్స పొందుతున్నారు. మంచినీటి ట్యాంక్‌లు శుభ్రం చేయకపోవడం వల్లే వ్యాధి ప్రబలుతోందని అంటున్నారు. మండలంలో 39 హెడ్ ట్యాంకులు ఉండగా, వీటిలో 16 గ్రౌండ్ లెవెల్ ట్యాంకులు ఉన్నాయి. లింగాల పైలెట్ ప్రాజెక్టు నుండి చిట్యాల, సింగవరం మక్కపేట, గోపినేనిపాలెం, మంగోల్లు, దేశ పాలెం గ్రామాలకు మంచినీరు సరఫరా అవుతోంది. మల్కాపురం పైలెట్ ప్రాజెక్టు నుండి మల్కాపురం రామచంద్రపురం, పెద మోదుగుపల్లి, మంగళ్ళు, దేశ్ పాలెం గండ్రాయి గ్రామాలకు మంచినీరు సరఫరా చేస్తున్నారు. ఇందుకుపల్లి ప్రాజెక్టు నుండి ఇందుకుపల్లి కన్నివేడు, చిన్న మోదుగుపల్లి, పెద్ద మోదుగు పల్లి, మోదుగు పల్లి మంచినీటి సరఫరా అవుతోంది. 30 ఏళ్ల క్రితం నాటి పైపులైన్లు లీకులు అవుతున్నాయని, దీంతో మురుగునీరు చేరి నీరు కలుషితం అవుతోందని స్థానికులు చెబుతున్నారు.


షేర్‌మహ్మద్‌పేట ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో చికిత్స పొందుతున్న సిమ్మసత్తి నాగమ్మను పరామర్శిస్తున్న బృందం

వత్సవాయిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శిస్తున్న సిపిఎం బృందం

జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో వైద్యులను డయేరియా పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న నాయకులు

షేర్ మహ్మద్ పేట పంచాయతీ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న నాయకులు

షేర్ మహ్మద్ పేట గ్రామానికి మంచినీరు అందించే బావిలో నీళ్లను పరిశీలిస్తున్న బృందం

వత్సవాయి మండలంలో నీటి పైపులను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.